

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 21 జులై 2025 | 8 పేజీలు

నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 21న సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అవసరం లేకుండా మీకోసం.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్‌ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

కొత్తకోడూరు అభివృద్ధికి కృషి చేస్తాం

- ఎమ్మెల్యే, ఛైర్మన్

2లో

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తకోడూరు అబివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి హమీ ఇచ్చారు. ఆదివారం కొత్తకోడూరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గంగమ్మ గుడికి, మసీదుకు వెళ్లి దర్శించుకున్నారు.

మిథున్ రెడ్డి అరెస్టు.. కుట్రపూరితమే: చింతల

విశాలాంధ్ర-పీలేరు: రాజకీయ కుట్రలతో పెడుతున్న కేసులు ప్రజాస్వామ్య విలువలకు ముప్పు అని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు మండలం దొడ్డిపల్లిలో వైసీపీ నాయకులు కంభం భాస్కర్‌రెడ్డి తండ్రి వాసుదేవ రెడ్డి కర్మక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం అయన విలేకరులతో కలికిరి, వాల్మీకిపురంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. రెడ్ రాజ్యాంగాన్ని అనుసరించి తప్పుడు కేసులతో నేతలను అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. అందులో మిథున్ రెడ్డికి సంబంధం లేని కేసులో ఇరికించి అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఇలానే కూటమి తీరు కొనసాగిస్తే భవిష్యత్‌లో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

మామిడి పండు మాధుర్యం

- నేడు జాతీయ మామిడి దినోత్సవం

మనసు చిలికే వసంత సౌరభం

రుచులను పంచే పర్వదినాన్ని మామిడి దినోత్సవం అంటారు. మన దేశ జాతీయ పండు మామిడి. అందుకే మామిడిపండు ప్రాధాన్యతను, రుచి ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ప్రతి ఏటా జూలై 21వ తేదీన జాతీయ మామిడి దినోత్సవం జరుపుకుంటారు. పండ్లలో మామిడిని రారాజు లేదా రాణి అని కూడా పిలుస్తారు. ఈ మామిడి పండ్లను ప్రజలు వివిధ రూపాల్లో ఆస్వాదిస్తారు. స్మూతీలు ఐస్ క్రీమ్ లు మరికొన్ని వంటకాలలో కూడా ఉపయోగిస్తారు. మామిడి పండుకు గొప్ప చరిత్ర ఉంది. ఇది పురాతన కాలం నుండి భారతదేశంలో పండుతోంది.

- విశాలాంధ్ర-పులివెందుల

మామిడిపండులో విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉన్నాయి ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. ప్రతి సంవత్సరం జూలై 21న జాతీయ మామిడి దినోత్సవాన్ని జరుపుకుంటా రు. కొన్ని జ్యుసి డెజర్ట, పానీయాల లో ప్రధానమైన అత్యంత రుచికరమైన పదార్థం, వేసవిలో ప్రతి ఒక్కరూ మొదట తినే పండు మామిడి. వేసవిలో ఇది సాంప్రదాయకంగా అద్భుతమైన విషయం, ఈ రుచికరమైన జ్యుసి పండుకు మనం ఒక ప్రత్యేకమైన రోజును కూడా అంకితం చేసుకున్నాము. వేసవి కాలంలో అత్యంత ఇష్టపడే పండ్ల జాబితాలో మామిడి అగ్రస్థానంలో ఉంటుంది. ముఖ్యంగా, దీనిని వివిధ రూపాల్లో రుచి చూడవచ్చు, అది మామిడి ఐస్ క్రీం, మామిడి మూస్, మామిడి స్మూతీ లేదా మామిడి పై కావచ్చు. అందువల్ల, ఈ అద్భుతమైన పండును ఆరాధించడానికి మామిడి పండ్లను రోజు కేంద్రంగా ఉంచడానికి జూలై 21న జాతీయ మామిడి దినోత్సవాన్ని జరుపుకుంటారు. రుచికరమైన మరియు రుచికరమైన మామిడి పండు చరిత్ర మరియు దాని గురించి అంతగా తెలియని కొన్ని వాస్తవాలను తెలుసుకుందాం.

2లో

ఐస్‌క్రీమ్ తింటే ఆ ఆనందమే వేరు

- నేడు జాతీయ ఐస్ క్రీమ్ దినోత్సవం

విశాలాంధ్ర-తొండూరు

సుమారు రెండు దశాబ్దాల క్రితం రకరకాల ఐస్‌క్రీమ్‌లు ఉండేవి. అందులో పుల్లఐస్ అంటే చూడని వారు విననివారు ఉండరు. ఇవి గ్రామీణ ప్రాంతాలల్లో విక్రయిస్తుంటారు. వేసవి వచ్చిందంటే ఐస్‌క్రీమ్‌పై మొగ్గుచూపుతారు. కాలక్రమేణా అవి కరుమరుగయ్యాయి. సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. వాటి రుచుల జాడ వేరుగా ఉంటుంది. ఇప్పుడు వివిధ రకాల ఐస్‌క్రీమ్‌లు మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఆనందానికి చిరునామా ఏదంటే ఐస్ క్రీమ్ అని టక్కున సమాధానమిస్తారు. ఐస్ క్రీమ్ ప్రాముఖ్యతను తెలియజేయడానికి ప్రతి ఏటా జూలై 21న ఐస్ క్రీమ్ దినోత్సవం జరుపుకుంటారు. మధురమైన మజిలీకి ఒక ప్రత్యేక రోజు ప్రతి సంవత్సరం జూలై మూడవ ఆదివారం రోజున అమెరికాలో జరుపుకునే ఈ ప్రత్యేక దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఐస్ క్రీమ్ ప్రియులకు కూడా పండుగలా మారింది. ఈ రోజు ఉద్దేశం ఐస్ క్రీమ్ సాంస్కృతిక ప్రాముఖ్యతను, మన దైనందిన జీవితంలో అది కలిగించే ఆనందాన్ని గుర్తు చేయడమే.

దినోత్సవ ప్రాముఖ్యత

1984లో అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ జూలైను "నేషనల్ ఐస్‌క్రీమ్ మంత్"గా ప్రకటించారు. అదే సమయంలో జూలై మూడవ ఆదివారం రోజు "నేషనల్ ఐస్ క్రీమ్ డే"గా అధికారికంగా గుర్తింపు పొందింది. అప్పటి నుంచీ ఈ రోజు ప్రత్యేకంగా ఐస్ క్రీమ్‌కు అంకితం చేయబడింది.

2లో

హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- జగన్‌ను తిరిగి సీఎంను చేసుకునేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి
- మాజీ ఎమ్మెల్యేలు రమేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం

2లో

విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా

పోరాటానికి సన్నద్ధం కావాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. హెచ్ఎంఎం హైస్కూల్‌లో ఆదివారం సిపిఐ రైల్వేకోడూరు నియోజకవర్గ 19వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని, విలువలకు తావులేకుండా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలను సంస్కరించే బాధ్యత నేటి యువతరంపై ఉందన్నారు.

2లో

భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతర

విశాలాంధ్ర–పీలేరు: పట్టణంలోని బండ్ల వంకలో వెలసిన నడివీధి గంగమ్మ జాతర వైభవంగా జరిగింది. పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు పురం రామ్మూర్తి నేతృత్వంలో బాజా భజంత్రీలు మేళ తాళాలతో బండ్లవంక వీధుల్లో నడివీధి గంగమ్మ జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు.

కొత్తకోడూరు అభివృద్ధికి కృషి చేస్తాం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తకోడూరులో మౌళిక సదుపాయాల కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు. వీధిలైట్ల మరమ్మతులకు సిబ్బంది ఆదేశించారు. కొత్తకోడూరు వాసులకు అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. అర్హులైన వారికి అందరికీ ప్రభుత్వ పథకాలు అందించామన్నారు. ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి మీకు మేము అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. పథకాలు అందని వారు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అందరికీ అందుబాటులో ఉంటామన్నారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, మారెళ్ళ రామకృష్ణ, తళ్లెం రమణారెడ్డి, మౌలా పఠాన్, ఉడుం శివకుమార్ రెడ్డి, నగిరిపాటి సంతోష్ కుమార్, బిజెపి నాయకులు నాగినేని బాలసుబ్రమణ్యం, జనసేనపార్టీ నాయకులు ఉత్తరాది శివకుమార్, స్థానికులు ముస్లింపెద్దలు, పాల్గొన్నారు.

విందు కార్యక్రమాల ద్వారా ఆత్మీయ బంధాలు బలపడతాయి

విశాలాంధ్ర–అట్లూరు: బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలము కవలకుంట్ల పంచాయితీ, బుచ్చంపల్లి గ్రామము నందు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవము జరిగి 41రోజులు పూర్తి అయిన సందర్భముగా ఆదివారం కందుల వెంకటసుబ్బయ్య, చల్లా తిరుపతయ్య , పెంచికలపాటి రమణయ్య , పెంచికలపాటి వెంకటరమణ, పెంచికలపాటి సుబ్బరాయుడు, తదితరుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి, వైఎస్ఆర్సిపి శ్రేణులుఆయన అనుచరులతో పాల్గొన్నారు. సందర్భంగా నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నూతన విగ్రహ ప్రతిష్ట లు జరిగి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా దేవస్థానం కమిటీలు వారు ఆహ్వానాల మేరకు విందు కార్యక్రమాలు గ్రామంలోని ప్రజలందరూ ఏర్పాటు చేయడం ఆప్యాయత, వెల్లి విరిసి ఆత్మీయ సంబంధాలు బలపడటానికి దోహదపడుతున్నాయని బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి అన్నారు. విశ్వనాథ్ రెడ్డి వెంట కవలకుంట్ల పంచాయితీ సర్పంచ్ చిలుకూరి పీరయ్య ,మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

మామిడిపండు మాధుర్యం.. మనసును చిలికే వసంత సౌరభం

మొదటి పేజీ తరువాయి

జాతీయ మామిడి దినోత్సవం చరిత్ర

ఈ రోజు చరిత్ర మూలం తెలియదు, అయితే ముందు చెప్పినట్లుగానే మామిడి పండ్లకు చాలా సుదీర్ఘ చరిత్ర ఉంది, అది దానికదే గొప్పది. మామిడి పండ్లను భారతదేశంలో సుమారు 5000 సంవత్సరాల క్రితం మొదటిసారిగా పండించినట్లు తెలిసింది. ఇది మతపరమైన ఆచారాలు భారతీయ జానపద కథలతో సంక్లిష్టంగా ముడిపడి ఉంది. బుద్ధుడికి బహుమతిగా ఇచ్చారు. ఒక మామిడి తోటను ఇంగ్లీష్, స్పానిష్ మాట్లాడే దేశాలలో గుర్తించబడిన మామిడి అనే పదం, ప్రధానంగా మలయాళ పదం 'మన్నా' నుండి తీసుకోబడింది, పోర్చుగీస్ వారు 1498లో కేరళలో సుగంధ ద్రవ్యాల వ్యాపారం కోసం సందర్శించినప్పుడు దీనిని మాంగోగా తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పండ్లలో మామిడి ఒకటి. మామిడి కేవలం ఒక పండు మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో చరిత్ర నాగరికతలో భాగం అని చెప్పవచ్చు.

మామిడి గురించి కొన్ని వాస్తవాలు

మామిడి పండ్లు అనేక పోషక ప్రయోజనాలతో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రసిద్ధి చెందిన పండ్లు. భారతదేశంలో మామిడి ప్రేమకు చిహ్నం. భారతదేశంలో, ఒక బుట్ట మామిడి పండ్లను స్నేహానికి చిహ్నంగా భావిస్తారు. భారతదేశంలో, మామిడి పండ్లను మొదట 5,000 సంవత్సరాల క్రితం పండించారు. భారతదేశంలో, మామిడి ఆకారం ఆధారంగా పైస్లీ నమూనా అభివృద్ధి చేయబడింది. మామిడిపండ్లు జీడిపప్పు పిస్తాపప్పులతో ముడిపడి ఉంటాయి. పండిన మామిడిలో 14శాతం చక్కెర 0.5శాతం ఆమ్లం ఉంటాయి. కాలక్రమేనా షుగర్ వ్యాధిగ్రస్తులు మామిడిపండు తినడానికి దూరం అవుతూ వస్తున్నారు. చక్కెర శాతం అధికంగా ఉంటుందన్న భావనతో మామిడిపండును పక్కన పెడుతున్నారు. కానీ వైద్యులు మాత్రం మామిడిపండును పరిమితంగా తీసుకోవచ్చని చెబుతున్నారు. మా మామిడిపండును తినాలనుకునే షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాలు తీసుకోవడం మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మిథున్ రెడ్డి అరెస్ట్ ముమ్మాటికీ అక్రమమే

- మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి

విశాలాంధ్ర–మదనపల్లి: ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ ముమ్మాటికీ అక్రమమేనని, అరెస్టును ప్రజలందరూ ఖండించాలని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి కోరారు. ఆదివారం స్థానిక వ్యవసాయ ఫంక్షన్ హాల్‌లో విలేకరులతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ప్రజా సమస్యలు లేవనెత్తే నాయకులను అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టడం సబబు కాదన్నారు. మద్యం కేసులో ఇప్పటికే ఐదు మంది అరెస్ట్ చేశారన్నారు. ఈ కేసులో మిథున్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోయినా తప్పుడు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. మిథున్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలు కొనసాగిస్తే న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెలుగు చంద్ర, మొత్తం రెడ్డి సర్పంచ్ దండు కరుణాకర్ రెడ్డి, రఫీ, లియాకత్ ఖాన్, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ అరెస్ట్ దారుణం

విశాలాంధ్ర–మదనపల్లి: ఎంపీ మిథున్ రెడ్డిపై లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సంబంధం లేని విషయాలతో ముడిపెట్టి ఎల్లో మీడియా పత్రికలలో ప్రచురించి కొత్త కథను తయారుచేసి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొని టిడిపికి వైసీపీ గుణపాఠం నేర్పుతుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమిది రాక్షస క్రీడ: తిమ్మారెడ్డి

విశాలాంధ్ర–పీలేరు: అధికారం చేపట్టింది మొదలుకొని కూటమి సర్కార్ రాజకీయ కక్ష సాధింపులతో రాక్షస క్రీడను సాగిస్తోందని వైసీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మండి పడ్డారు. విలేకరుల సమావేశం నిర్వహించి ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్‌ను ఖండించారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగమే

విశాలాంధ్ర–మదనపల్లి: కూటమి ప్రభుత్వ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని వైసీపీ గుర్రంకొండ మండల కన్వీనర్ ముక్తియార్ అలీఖాన్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిథున్ రెడ్డిపై లిక్కర్ కేసు మోపి ఆయనపై సమాజానికి తప్పుడు సందేశాన్ని అందించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ప్రెస్‌మీట్‌లో మాజీ ఎంపీపీ నక్క చంద్రశేఖర్, అప్పుల్ల, ఎంపీటీసీ రాజగోపాల్, సాంబశివారెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి అరెస్టు.. అప్రజాస్వామ్యం

విశాలాంధ్ర–రామసముద్రం: అధికారం ఉందని కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులతో అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తోందని వైసిపి మండల కన్వీనర్ కేశవరెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి కనగాని గేవన్న, దొడ్డిపల్లి ఆనందలు ముక్తకంఠంతో ఖండించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రతిపక్ష పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నేతలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడమే లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. కార్యక్రమంలో వైసీపీ మండల యువత అధ్యక్షుడు బాలాజీ, సర్పంచ్ ఉదయ శంకర్‌రెడ్డి, సిహెచ్ ప్రకాష్, రాధాకృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సిపి రమణప్ప, మైనార్టీ సెల్ సర్దార్ బాషా, అంబరీష్, కేశవ, వేణు, శివ నారాయణస్వామి, భాస్కర తదితరులు పాల్గొన్నారు.

విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి పోరాటాలు చేస్తున్న వారిపై ఉగ్రవాదులని ముద్రవేయడం దారుణం అన్నారు. దేశ సంపదను గుజరాతీలు కొల్లగొడుతున్నారన్నారు. శత్రు దేశం అయినటువంటి పాకిస్తాన్, అమెరికా చెప్పిన వెంటనే చర్చలు జరుపుతారు తప్పితే ఈ దేశంలో ఉన్నటువంటి తమ హక్కుల కోసం పోరాడుతున్నటువంటి మావోయిస్టులను రూపు మాపుతామని మోడీ,అమిత్ షా చెప్పడం అత్యంత దారుణం ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి ఆపరేషన్ కగార్‌ను అపేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని పరిశ్రమలను తీసుకురాకుండా నిరుద్యోగులను, నిరుద్యోగులుగా మిగిల్చారన్నారు. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ మాటలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయని విమర్శించారు. దళిత, గిరిజన మహిళపై దాడులు జరుగుతున్నా చెవులోడు ముందర శంఖం ఊదినట్లు మోడీ దిగజారి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మోడీ మతాల మధ్య చిచ్చు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 11నెలలు దాటినా ఇంతవరకు అభివృద్ధి లేదన్నారు. ప్రభుత్వం దొంగలకు కాపాలకాస్తుందన్నారు. 35సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేయబడిన గాలేరు నగిరి ప్రాజెక్టు రెండో దశ పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ నేడు 82 వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తానని చూస్తే ఉట్టికి ఎగరనమ్మ స్వర్గానికి నిచ్చెనలు వేసినట్టుందన్నారు. గాలేరు నగరి రెండోదశ పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగంపేట బెరైటీస్ గనులను బల్క్ టెండర్ల పేరుతో ఖనిజాన్ని మొత్తం దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మహాసభలో సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ, శివరామకృష్ణ దేవర, సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్, వెంకటయ్య, నియోజక వర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణచైతన్య, కార్యవర్గ సభ్యులు గంగాధర్, పోకూరు మురళి,దార్ల రాజశేఖర్,ఎన్ సరోజమ్మ, సెల్వంకుమార్, ఆదినారాయణ, నాగమ్మ, మోడి శివయ్య, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

ఐస్‌క్రీమ్ తింటే ఆ ఆనందమే వేరు

మొదటి పేజీ తరువాయి

ఐస్ క్రీమ్ అనేది ఓ మధురానందమే

చలికి చల్లదనాన్ని అందించడమే కాదు, ఆహ్లాదాన్ని కలిగించే ఐస్ క్రీమ్ చిన్నవారినుంచి పెద్దవరకూ అందరూ ఇష్టపడే డెజర్ట్. ప్రత్యేక రుచులు, వంటకాలు ఉండటం దీని విశిష్టత. చాక్లెట్, వెనిల్లా, స్ట్రాబెర్రీ వంటి సంప్రదాయ రుచులపాటు తాజా ఫ్లేవర్స్‌తోను ఐస్ క్రీమ్ ఎప్పటికప్పుడు నవీనతను ఆవిష్కరిస్తూ ముందుకు సాగుతోంది. కుటుంబ సభ్యులతో కలిసి ఇష్టమైన ఐస్ క్రీమ్ ని ఆస్వాదించండి. బహుళ రకాల రుచులను పరీక్షించండి. స్వయంగా ఇంట్లో ఐస్ క్రీమ్ తయారు చేయండి. స్థానిక ఐస్ క్రీమ్ పార్లర్లను సందర్శించి వారి ప్రత్యేకతలను ఆస్వాదించండి. ఇది భాష, ప్రాంతం, వయస్సు అనే భేదాలు లేని మధురత. ప్రతి చెరువులోనూ చల్లదనాన్ని కలిగించే ఓ చిన్నదైన ఆనందకణం లాంటిది. అందుకే ఈరోజు మన అందరికీ ఓ మధురమైన గుర్తుగా నిలుస్తుంది. అందరూ చల్లంగా ఆనందంగా ఐక్యంగా ఉండాలని ఆశిద్దాం.. ఆకాంక్షిద్దాం.

హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర–సంబేపల్లె: ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం విమర్శించారు. ఆదివారం సంబేపల్లెలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లకు నెలకు రూ.10వేలు ఇస్తామని వ్యవస్థనే రద్దు చేయడం, ఇంటింటి రేషన్ పంపిణీకి మంగళం పాడడం, యువతకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగభృతి ఇవ్వకుండా ఎగ్గొట్టడం, జాబ్ క్యాలెండర్, ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం, ఆడబిడ్డ నిధి పథకం కింద మహిళలకు నెలకు ఇస్తామన్న రూ. 1500 ఇవ్వకపోవడం, బడుగు, బలహీన వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చెప్పి మోసం చేయడం, ఆచరణకు నోచుకోని మహిళలకు ఉచిత బస్సు, అభివృద్ధి పనులు చేపట్టలేదంటూ ఆయన ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రీకాలింగ్ చంద్రబాబు మేని ఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామంలో రచ్చ బండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి సంబేపల్లె మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబేపల్లెకు వచ్చినప్పుడు మండలానికి పైసా నిధులు మంజూరు చేయలేదని శాశ్వత ప్రాజెక్టుకు ఎటువంటి హామీలు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిదంబరెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల ఉపేంద్ర రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, గొల్ల రమేష్ రెడ్డి, వైసీపీ శ్రీధర్ రెడ్డి, ఆవుల వేణుగోపాల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిపి నాగిరెడ్డి, సర్పంచులు రామచంద్ర మోహన్, అమరనాథ రెడ్డి, నాగరాజు యాదవ్, దండు నాగభూషన్ రెడ్డి, వెంకటరమణ నాయక్, ఎంపీటీసీ భద్రయ్య, మాజీ ఎంపిటిసి శివయ్య, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

ఇన్సాఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : నిన్నటి రోజున ఇన్సాఫ్ మండల సమావేశం జరిగిన అనంతరం నూతన ఇన్సాఫ్ కమిటీ 21 మందితో ఏర్పాటు చేసుకొని అధ్యక్షులుగా రఫీ కార్యదర్శిగా హుస్సేన్ కోశాధికారిగా చాంద్ భాష తో పాటు 21 మందితో ఏకగ్రీవ ఇన్సాఫ్ కమిటీ ఏర్పాటు చేసుకుని, భవిష్యత్తు ఉద్యమాలుగా ముస్లిం సమస్యలపై నిరంతరం పనిచేస్తామని ముస్లిం సమస్యలు ఏమి ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే తగు అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కారం చేయిస్తామని మండల ప్రజలు కమిటీని ఆదరించి ముస్లిముల ఐక్యతకు, లాల్ నీల్ అన్న నినాదంతో ముందుకెళ్లి ముస్లింల సమస్యలపై విడతల వారీగా పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు. అలాగే ఇన్సాఫ్ కమిటీ సభ్యులు విద్యావంతులు, క్రమశిక్షణ కలిగిన, చదువుకున్న యువత ఎక్కువమంది ఉన్నందున భవిష్యత్తు ఉద్యమాలే ఇన్సాఫ్ అజెండా ముందుకు వెళ్దామని అన్నారు. మండల సహాయ కార్యదర్శి రహమతుల్లా, ఖాసీం, పిరవల్లి, మధు, ఇస్మాయిల్,, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలోనే అన్ని గ్రామాలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ద్వారా శ్రీకారం చుట్టడం జరుగుతుందని అందులో భాగంగా అభివృద్ధి పై మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేకంగా చొరవ చూపిస్తున్నాడని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం అందులో భాగంగానే తన సొంత మండలం అన్ని కి నవోదయ పాఠశాలకు ఎంతో కృషి చేశాడని అంబేద్కర్ గురుకుల కళాశాలకు ప్రత్యేక దృష్టి చూపించారన్నారు. తెలుగుదేశం పార్టీ, రేకల కుంట పంచాయితీ, యువ నాయకులు, కానాల మల్లికార్జునరెడ్డి తన సొంత పంచాయతీలో తెలుగుదేశం పార్టీ, ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంసూపర్ సిక్స్ అమల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ఒకొక్క హామీని నెరవేర్చుకుంటూ ప్రభుత్వం వస్తుందన్నారు. అందులో భాగంగానే పంచాయతీలో ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రజలకి ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహనను కల్పించే కార్యక్రమం చేపట్టారు. రేకలకుంట అగ్రహారం పోలింగ్ బూత్ 231లో ప్రభుత్వ పాంప్లెట్లను ప్రజలకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నాయకులు శివ యాదవ్, పెరుగు నాగేంద్ర, రామాంజనేయులు, చంద్ర ఓబుల నాయుడు, నాగిపోగు మధు, బుజ్జి దాసు చంద్ర, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తాం

అగ్రికల్చర్ బకాయిలు, 3,59 కోట్ల రూపాయల ఎస్సీ ఎస్టీ బకాయిలు 4.0 కోట్లు

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండలంలోని అగ్రికల్చర్ సంబంధించిన, 3,59 కోట్లు బకాయిలు లు ఎస్సీ ఎస్టీ ల బకాయిలు, 4,0 కోట్ల రూపాయలు మరియు బిల్లు స్టాప్ కొరకు సోషల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు రాబోయే రోజుల్లో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చూస్తుందని కరెంట్ బిల్లులు ప్రజలు సకాలంలో చెల్లించి క్యూ ఆర్ బిల్లులు పెంచుకోవచ్చని 14 రోజుల లోపల చెల్లించుకోవచ్చు అన్నారు రైతులకు కూడా నాణ్యమైన విద్యుత్తును అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని అతి త్వరలో ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు జిల్లా ఎలక్ట్రికల్ టెక్నికల్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యుత్ శాఖ,సిఈ కృష్ణ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆదివారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకుని అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మైదుకూరు డివిజన్ పరిధిలో అగ్రికల్చర్ అగ్రికల్చర్ బకాయిలు, 3,59 ఎస్సీ ఎస్టీ 4,0 కోట్ల బకాయిల ఉన్నాయని ప్రజలు విద్యుత్ బకాయిలు సకాలంలో బిల్లులు ఫైన్ తో కట్టనవసరం లేదన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో రైతులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని వారు తెలిపారు అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయం యాజమాన్యంమర్యాదలతో వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికి బ్రహ్మంగారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలను చేపట్టారు, అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి బ్రహ్మంగారి కాలజ్ఞాన చరిత్రను వారికి తెలియజేశారు. పూలమాలలతో సాలవతో ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ రామచంద్ర మూర్తి,,ఈఈ ఏడి కులయప్ప, ఏఈలు లైన్మెన్ రమేష్ వారి సిబ్బంది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాలానికి సవాళ్లు విసురుతూ మార్పు కోసం ముందుకు కదులుదాం

జిల్లా మహాసభలకు ముస్తాబైన బద్వేలు -25వ కడప జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -బద్వేలు : కరువు వలసలు ఆత్మహత్యల శాశ్వత విముక్తి కోసం నిధులు నికరజలాల సాధన కోసం కడప జిల్లా సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయమే లక్ష్యంగా 16 సంవత్సరాల తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా 25వ మహాసభలు ఈనెల 22 23 24 తేదీలలో బద్వేలులో జరగబోతున్నాయని మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ పేర్కొన్నారు ఆదివారం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి కాలనీలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై అవతరించి 100 సంవత్సరాల పూర్తి చేసుకున్నదని ఆవిర్భావం నుండే దేశ స్వాతంత్రం కోసం భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం సమరశీల పోరాటాల నిర్వహించిందని ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణ చట్టం ఉపాధి హామీ సమాచార హక్కు ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో క్రియాశీల పాత్ర పోషించిందని దేశ సమైక్యత సమగ్రత సమానత్వం కోసం పోరాడుతున్నదని వారన్నారు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదని రాష్ట్రంలో మైండ్ వైన్ ల్యాండ్ శాండ్ మాఫియా పాలక పార్టీలు ఏవైనా తమ చర్యలు యథావిధిగా కొనసాగిస్తున్నాయని ప్రాజెక్టుల పూర్తి పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించడం లేదని వారన్నారు నిత్యం కరువుతో అల్లాడుతున్న సీమ గొంతు తడిపేందుకు పెండింగ్లో ఉన్న గాలేరు నగరి హంద్రీనీవా తెలుగు గంగ రాజోలి వెలిగొండ జిల్లాలోని గండికోట వామికొండ సర్వరాయర్ పైడిపాలెం చిత్రావతి మైలవరం బ్రహ్మ సాగర్ ప్రాజెక్టులు పూర్తి చేసి పంట కాలువల నిర్మాణం చేపట్టి నిర్వాసితులకు నష్ట పరిహారం పునరావస చర్యలు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిధులు నికరజలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని వారన్నారు జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే 100 సంవత్సరాలకు సరిపడు ముడి సరుకు అందుబాటులో ఉన్నదని నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు ప్రత్యక్షంగా 25 వేల మందికి పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదన్నారు జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగా నడిచిన చెన్నూరు చక్ర ఫ్యాక్టరీ ప్రొద్దుటూరు పాలకేంద్రం పేపర్ మిల్ దాన ఫ్యాక్టరీ సహకార రంగాలను ప్రభుత్వాల ఉద్దేశపూర్వకంగానే మూత వేయించారన్నారు నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రైవేట్ రంగంలో స్పిన్నింగ్ మిల్లులు అనేక మూతపడ్డాయి అన్నారు సహజ వనరులు నీళ్లు కరెంటు భూమి రోడ్డు రైల్వే ఏర్పోర్ట్ అన్ని విధాల అవకాశాలు ఉన్నప్పటికీ అవకాశవాద ఆధిపత్య రాజకీయాల మధ్య పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నదని వారు తెలిపారు అలాగే బద్వేలు నియోజకవర్గంలోని సోమశిల ఎత్తిపోతల పథకం ,ఈ ప్రాంతంలో పార్కు ,మున్సిపల్ స్టేడియం , మెడికల్ కాలేజీ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీలో స్థానికులకు అవకాశం,బద్వేలు నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి కోసం, భవిష్యత్ పోరాటాలకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారన్నారు, సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా ఈనెల 22 నుండి 24 వరకు బద్వేలులో సిపిఐ 25వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా 22వ తేదీ సాయంత్రం మూడు గంటలకు బద్వేలు పట్టణం మార్కెట్ యార్డ్ వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ఈ ప్రదర్శనకు బద్వేల్ మండలంలోని రైతుల కార్మికులు కర్షకులు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల సమితి నాయకులు సుబ్బారెడ్డి తిరుమల కృప వెంకటేష్ బ్రహ్మయ్య శీను దేవి రాజశేఖర్ వీరయ్య హరి అభిరామ్ బాలయ్య సౌందర్య రామక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయని వారికి పదవులా..! సిగ్గుచేటు

వైసీపి జిల్లా కార్యదర్శి చాపాటి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మూడు రోజుల క్రితం నేను ప్రెస్ మీట్ లో అడిగిన భూ కబ్జాలకు సంభందించి సమాధానం చెప్పకుండా, ఏ మాత్రం కొంచెం కూడా అవగాహన లేకుండా సంబంధం లేని ఎక్కడెక్కడి భూములు, సర్వే నెంబర్లు తీసుకువచ్చి నాకు అంట గట్టడం, అర్థం పర్థం లేకుండా ఎదురు దాడి చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, ఇది మంచి పద్ధతి కాదని రంగసముద్రం నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి వీర చంద్రాయుడిని, జిల్లా టీడీపీ కార్యదర్శి సుబ్బారావును వైఎస్ఆర్సీపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి హెచ్చరించారు. చాపాటి వారి భూ దోపిడీ అని వీర చంద్రాయుడు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అన్నారు. ఎలాంటి భూ కబ్జాలకు పాల్పడలేదని, అలా పాల్పడి వుంటే నిరూపించాలని, మీడియా ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంటానని చాపాటి అన్నారు. ఎక్కడయినా ముఖాముఖీ డిబేట్ కు సై అంటూ సవాల్ విసిరారు. తెలుగు దేశం పార్టీ కూడా ఇలాంటి వారిని ప్రోత్సహించడం సరికాదన్నారు. అసలు ఎవరు ఈ వీర చంద్రాయుడు, ఏనాడయినా మండలంలో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నాడా అసలు తెలుగుదేశం పార్టీకి ఈరోజు వరకు ఒక్క సారయినా ఓటు వేసాడా అని నిలదీశారు. ఓటు కూడా వేయని వీర చంద్రాయుడిని నీటి సంఘం అధ్యక్షుడిని చేయడం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి రితీష్ రెడ్డికి ఎంతవరకు సమంజసం అన్నారు. మండలంలో తెలుగు దేశం పార్టీ కోసం కష్టపడ్డవాళ్లు ఎంతోమంది వున్నారని, అలాంటి వాళ్లకు పదవులు ఇచ్చి గౌరవిస్తే మంచిదని, అందరూ కూడా సంతోషిస్తారని టీడీపీకి హితవు పలికారు. కోట్ల రూపాయలతో కాంట్రాక్టు పనులు చేసుకొనే తెల్ల రేషన్ కార్డు కూడా లేని చెరుకూరి వీర చంద్రాయుడికి రంగసముద్రం గ్రామ రెవిన్యూ పొలం సర్వే నెంబర్ 75లో 3.22 ఎకరాలు డికేటీ పట్టా ఎలా వచ్చింది అన్నారు. సర్వే నెంబర్ 62 లో 80సెంట్లు, 63లో 3.50 ఎకరాలు చాటకొండు నాగరాజు పేరుతో ఆన్ లైన్ అయింది నిజం కాదా అన్నారు. 136-5 లో 5 ఎకరాలు నాగరాజు పేరుతో వున్న భూమి కూడా ఆర్మీ పట్టానే కదా అన్నారు చాపాటి. ఒకే వ్యక్తికి రెండుసార్లు ఆర్మీ పట్టా ఎలా ఇస్తారు అన్నారు. నాగరాజుపై పోలీస్ విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయ్ అన్నారు. అలాగే పోరుమామిళ్ల చెరువు నుంచి రంగసముద్రం చెరువు వరకు కాలువలు ఎంత ఉండాలి, ప్రస్తుతం ఎంతవరకు కబ్జాకు గురయ్యాయి లెక్కలు తీయాలన్నారు. కాలువలపై అక్రమ నిర్మానాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు చాపాటి. ఈ చెరువు కాలువపై శ్రీ చైతన్య స్కూల్ వద్ద నుంచి చెరుకూరి చంద్రాయుడు లాడ్జి వరకు రూములు కట్టుకొని బాడుగలు వసూలు చేసుకుంటున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేసి పోలీస్ చర్యలు తీసుకోవాలని చాపాటి నారాయణ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు.

రెడ్ బుక్ రాజ్యాంగం ఎంతో కాలం సాగదు

విశాలాంధ్ర -నందలూరు: రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ఎంతోకాలం సాగదని రాజంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, నల్లతిమ్మాయపల్లి సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పల్లె మాధవి, సౌమ్యనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, వైస్ ఎంపీపీ అనుదీప్ లుపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ ఇచ్చినటువంటి పథకాలపై దృష్టి పెట్టకుండా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనుచరులపై దృష్టి పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని రెడ్ బుక్ రాజ్యాంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందులో భాగంగానే రాజంపేట పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై మద్యం కేసులో ఆధారాలు లేకుండా కక్షపూరితంగా కేసులో ఇరికించాలనే కక్షపూరితంగా సాక్షాధారం లేకుండా వివిధ రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఇటువంటి తప్పుడు కేసులకు వైఎస్ఆర్సీపి నాయకులు ఎటువంటి భయభ్రాంతులకు లోను కారని తెలియజేశారు. అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు వాగ్దానాలు చేసి వాగ్దానాలు నిలబెట్టుకోలేక, కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో తప్పుడు కేసులు పెట్టడం మొదలుపెట్టారని అన్నారు. అక్రమ అరెస్టుకి ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని, ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండు మల్లికార్జునరెడ్డి, వాలంటీర్స్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, ఉప సర్పంచ్ ఇబ్బు,గుణ యాదవ్, ఎస్సీ సెల్ మానిటరింగ్ సభ్యులు పెనుబాల నాగ సుబ్బయ్య, కాకి చంద్ర, మహబూబ్ బాషా, మోడపోతుల సుధాకర్, ఎముక దుర్గయ్య, మహిళా నాయకులు లక్ష్మీదేవి, పొదిలి దేవి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కనుసన్నల్లో సిమెంట్ పరిశ్రమలు

- ఆదాయ వనరులుగా మారిన కర్మాగారాలు
- యాజమాన్యాలు వైకాపా నాయకులపై ఉన్న ప్రేమను విడనాడాలి
- టిడిపి ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ హితవు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఈ ప్రాంతంలోని సిమెంటు పరిశ్రమలు వైసీపీ కనుసన్నల్లో నడుస్తున్నాయని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ పరిశ్రమల యాజమాన్యాలు వైకాపా నాయకులకు వత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్నాయని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి బాధ్యులు చదివిరాళ్ల భూపేష్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భూపేష్ ఈ ప్రాంత సిమెంటు సిమెంటు పరిశ్రమల యాజమాన్యాల వైఖరిని తప్పుపట్టారు. ఇక్కడి జువారి, ఎర్రగుంట్ల, చిలమకూరు అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలు సిఎస్ఆర్ నిధుల మంజూరులో తప్పుడు లెక్కలు చూపి మోసగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా, వైద్య సేవలను విస్మరించి ప్రజలకు కాలుష్యాన్ని వెదజల్లుతూ నివారణ చర్యలు తీసుకోవడం లేదని భూపేష్ ఆరోపించారు. పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు యాజమాన్యాలు తగిన న్యాయం చేయలేదని

భూపేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల మైనింగ్‌లో బ్లాస్టింగ్ ధాటికి సమీప గ్రామాల్లో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని చదిపిరాళ్ల ధ్వజమెత్తారు. సిమెంటు విక్రయాల్లో ప్రాంతానికో రేటు నిర్ణయించి దోచుకుంటున్నారని పరిశ్రమల్లో పని చేసే ఉద్యోగులకు ప్రయోజనాలు కల్పించడం లేదని కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకోవడం లేదని ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని భూపేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల మొండివైఖరి కారణంగా ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభ్యం కాని నేపథ్యంలో ఇక్కడి ఎన్డీఏ కూటమి శ్రేణుల్లో ఒకింత నైరాశ్యం ఉన్న విషయాన్ని భూపేష్ గుర్తుచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన కారణంగా ఇక్కడి సిమెంటు రంగ పరిశ్రమల్లో తమకు అవకాశాలు లభిస్తాయని ఆశించిన శ్రేణులు భంగపడడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పరిశ్రమల యాజమాన్యాలు వైసీపీ నాయకులపై ఉన్న ప్రేమను విడనాడాలని భూపేష్ హితోవు పలికారు.

స్పాట్ వ్యాల్యూయేషన్ నిధులను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పదవ తరగతి పరీక్షలకు సంబంధించి స్పాట్ వాల్యూషన్ నిధులను ఉపాధ్యాయుల ఖాతాలో జమ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారంకడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 పదవ తరగతి పరీక్షలకు సంబంధించి చీఫ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, స్క్వాడ్‌ల రెమ్యునరేషన్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఉన్నారు. బదిలీల్లో రీఅపోస్మెంట్లో వచ్చిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు కేటాయించి

జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శిలు బాలకృష్ణ రవిశంకర్, వివిధ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

20కోట్ల బ్రిడ్జి పనులకు షార్ట్ టెండర్లా!.?

- సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 కోట్ల కు పైబడి టెండర్లకు కనీసం 14 రోజుల గడువుతో ఓపెన్ టెండర్లు పిలిచే ప్రక్రియను ప్రక్కన పెట్టి ఏకపక్షంగా కాంట్రాక్టర్‌కు టెండర్ కట్టబట్టేందుకు షర్ట్ టెండర్‌ను ప్రకటించడం దారుణం, అభ్యంతరకరమని సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ విమర్శించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కడప అభివృద్ధి పనుల మొదటిసారి విడుదల చేసిన 20 కోట్ల రూపాయల నిధులు పనులు టెండర్ల దశలోనే పారదర్శక, జవాబుదారితనం లోపించడం దారుణమన్నారు. 20న ఆదివారం టెండర్ పై పత్రికల్లో ప్రకటన వస్తే 19న శనివారం 5 గంటలకు టెండర్ డౌన్లోడ్ ప్రారంభించి జూలై 21వ తేదీ సాయంత్రం 5-30గంటల వరకు సమయంతో షార్ట్ టెండర్ ప్రకటించడం విడ్డూరమన్నారు. ప్రజాధనాన్ని పారదర్శకంగా వినియోగించాల్సిన బాధ్యతను విస్మరించి మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం తొందర పాటు చర్యలు చేపట్టడం అక్రమాలకు తావు ఇవ్వడమేనన్నారు. టెండర్ల ప్రక్రియలో నిజ మైన పోటీ లేకుండా ప్రజాధనాన్ని ఒకే వ్యక్తి చేతికి కట్టబట్టే షార్ట్ టెండర్ ప్రక్రియను పెద్ద మొత్తాల పనుల కోసం వినియోగించడం సమంజసం కాదన్నారు. షార్ట్ టెండర్ రద్దుచేసి ఓపెన్ టెండర్‌ను పిలవాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఆడికృత్తిక ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కందుల విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి కడప లోని కొత్త కలెక్టరు కార్యాలయం దగ్గరలోని మహావీర్ సర్కిల్ వద్ద గల సుబ్రమణ్య స్వామి ఆలయం నందు ఆడి కృత్తిక సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారనీ ఆలయ అర్చకులు సందీప్ శర్మ తెలిపారు. ఉదయమే 5 గంటలకు గుడికి చేరుకుని ప్రత్యేకంగా ఆషాఢ భాహుల దశమి ఆడికృతిక ప్రత్యేక అభిషేకాలు, నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించి, భక్తులకు తగు ఏర్పాట్లు పూర్తి చేసి, స్వామి వారి మూల విరాట్టుకి అభిషేకాలు, హెూమాలు నిర్వహించారనీ. తెలిపారు. అనంతరం నూతనంగా

ప్రతిష్టించిన 18 అడుగుల సుబ్రమణ్య స్వామి విగ్రహానికి 108లీటర్ల ఆవు పాలుతో కుంభాభిశేకం నిర్వహించారు గజమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారనీ. తెలిపారు అనంతరం ఉదయం 11 గంటలకు భక్తులకు అన్న ప్రసాద వినియోగం, కార్యక్రమాలలో పాల్గొన్నారు అని తెలిపారు.

వలసలను నిరోధించాలి: సీపీఐ

విశాలాంధ్ర-మదనపల్లి: అన్నమయ్య జిల్లాలో పెద్దఎత్తున ప్రజలు జీవనోపాధి లేమి, ఉపాధి అవకాశాల లేక, సాగు నీటి సమస్యలు వంటి కారణాలతో వలస బాట పడుతున్నారని తక్షణమే జిల్లా అధి కారులు పాలకులు స్పందించి జిల్లాలో వలసలు నివారణ చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. వలసలు ఒక ఆందోళనకరమైన పరిణా మం. కన్నతల్లి లాంటి గ్రామాలను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లడం దారుణమైన విషయం అన్నారు. సాంఘిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక వసతులు, ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి మద్దతు ధరలు, సాగు నీటి లభ్యత వంటి అంశాలపై చురుకైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమ స్వగ్రామాలలోనే గౌరవంతో జీవించేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాల అభివృద్ధే నిజమైన రాష్ట్రాభివృద్ధికి పునాది అన్నారు.

కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులతో భయపెడుతోంది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నడి రాష్ట్రంలో ఒక నియంత పాలన కొనసాగుతుంది, వైయస్సార్ కాంగ్రెస్పార్టీ నాయకులే టార్గె ట్‌గా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు తో చేయడం దారుణమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వింగ్ అధికార ప్రతినిధి షేక్ గౌస్ బాషా (చాక్లెట్) తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో విచారణలు అక్రమంగా లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఆ ప్రక్రియలో ఇంకా కొనసాగితే ఏ మాత్రం ప్రభుత్వ తీరును ప్రజలు ఎండ కడతారన్నారు. అధికారం శాశ్వతం కాదు, అధికారులు శాశ్వతం. వచ్చేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అన్నా రు. మీరు ఒక దుష్ట పరిపాలన ప్రారంభిం చారు. రాబోయే ప్రభుత్వాలు లో కూడ ఈ దుష్ట సంప్రదాయాన్ని పరిస్థితి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేదానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే కాలంలో అంతకు అంత వడ్డీతో సహా చెల్లిస్తామని దుయ్యబ ట్టారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ పూర్తిగా అండగా ఉంటుందన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం కందిపప్పు, కోడిగుడ్లు సరఫరా: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పు కోడిగుడ్లు పాలు చిక్కీలు ఇతర సరుకులు పంపిణీ చేయడం లేదని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లా వాపోయారు. ఆదివారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి సుబ్బరాయుడు సమక్షంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ జిల్లాలో బద్వేల్ తదిదర ప్రాంతాల్లోని అంగన్‌వాడీ సెంటర్స్‌కు పిల్లలు గర్భిణులు బాలింతలకు అందజేస్తున్న కందిపప్పు పుచ్చుపట్టి పురుగులతో బూజు పట్టిన నాసిరకంగా ఉంటే ఆహారం వికటించే ప్రమాదం ఉందని అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ అధికారులు దృష్టికి తీసుకెళ్తే ప్రభుత్వం ఇచ్చిన పప్పునే అందజేశామని బుకాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల దగ్గర ముందుగానే వేలిముద్రలు చేసుకుని రెండు మూడు రోజుల తర్వాత సరుకులు సరఫరా చేస్తుండడంతో వాటిని గుర్తించలేక పోతున్నారనీ కాంట్రాక్టర్ తో మీలాకత్ అయిన ఐసిడిఎస్ అధికారులు కూటమి ప్రభుత్వానికి

చెడ్డ పేరు తీసుకొచ్చే ప్రయత్నంగా ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీ సెంటర్స్ కు అందించే సరుకులు నాణ్య తగా ఉండేలా తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యమైన లేకపోవడంతో లబ్ధిదారులకు సమాధానాలు చెప్పుకోలేక అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల యాప్లు తెచ్చి అంగనవాడిలపై పని భారం పెంచుతున్నదని, ఎఫ్ఆర్ఎస్ వలన అంగన్వాడి సిబ్బంది కాకుండా లబ్ధిదారులు కూడా వారి పనులు పోగొట్టుకొని కాపలా కాసే పరిస్థితి ఏర్పడింది కూటమి ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగంమా

విశాలాంధ్ర-సుండుపల్లె: రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మద్యం కుంభకోణం కేసులో అక్రమంగా అరెస్టు చేశారని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తున్నదని, మద్యం కుంభకోణం కేసులో అక్రమంగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని వారు అన్నారు. రాజకీయ కక్షతో అక్రమంగా మద్యం

కుంభకోణం కేసులో కుట్రపూరితంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు

- వ్యవసాయ ఫీడర్ల కింద నాలుగు ప్రాంతాల్లో.. - డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: విద్యుత్‌శాఖ ఎర్రగుంట్ల సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయ ఫీడర్ల కింద ఫీడర్ సోలరైజేషన్‌లో భాగంగా నాలుగు ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గత రెండు రోజుల క్రితం జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ మండలంలోని రంగసాయిపురం గ్రామ సమీపంలో గల కొండపై 25 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో అందుకు వీలుగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రంగం

సిద్ధం చేసింది. ఆమేరకు ఎర్రగుంట్ల సబ్ డివిజన్ పరిధిలో మండల పరిధిలోని రంగసాయిపురంతో పాటు కమలాపురం మండలం లేటపల్లె వీరపునాయిని పల్లె మండలం కొమ్మది, పాయసంపల్లె గ్రామాల పరిధిలో గల ప్రభుత్వ భూముల్లో భూముల్లో ఒక్కో ప్లాంటు 0.5 నుంచి 1 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ రెవిన్యూ శాఖ ద్వారా ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లను సేకరించి ప్రభుత్వానికి నివేదించామని కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే ప్లాంట్ల పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలియజేశారు. సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు సుమారు 5600 మంది ఎస్సీ, ఎస్టీలు సోలార్ పలకల ఏర్పాటుకు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు కిరణ్ కుమార్ వివరించారు.

రక్తదానం సామాజిక బాధ్యత

- జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప, అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మొదటి రోజు కడప నగరంలోని బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 వద్ద జేబీవీఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరయ్య, డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ నాగరాజు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన సేవా కార్యక్రమం ఒక వ్యక్తి రక్తం ఇంకొకరి ప్రాణాలను కాపాడగల శక్తి కలిగి ఉందని కావున దీని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సంస్థలు ఇంత గొప్ప కార్యాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాకాల ప్రభావం వల్ల రక్త అవసరాలు పెరుగుతున్న వేళ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరాలు ఎంతో సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవల్లో రక్తదానం ప్రత్యేక స్థానం కలిగి ఉందని ప్రతి ఒక్కరూ తమలోని బాధ్యతను గుర్తించి రక్తదానానికి ముందుకు రావాలని మరియు ఈ తరహా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు అశోక్ ,సభ్యులు ఈశ్వరయ్య, వికసిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీదేవి, వెంకటనారాయణ రెడ్డి, ప్రభుత్వ సిబ్బంది, డాక్టర్ ఓ.వి రెడ్డి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రంగనాథరెడ్డి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, 40 మందికి పైగా రక్త దాతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

రాక్షస పాలన కొనసాగుతుంది

- మాజీ డిప్యూటీ సీఎం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు ఎస్‌బి అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలో ఒక నియంత పాలన కొనసాగుతోందని రాక్షస పాలనల ప్రభుత్వం పని చేస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులే టార్గెట్. చేసి వారిని అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తోందని మాజీ డిప్యూటీ సీఎం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు ఎస్.బి. అంజాద్ భాష. అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టలు....లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టలు చేస్తున్నారని తెలిపారు.ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోమన్నారు. ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం అన్నారు. అధికారం శా శ్వతం కాదుఅధికారులు శాశ్వతం.. వచ్చేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే.. మీరు ఒక దుష్ట సాంప్రదాయాన్ని ప్రారంభించారు రాబోయే ప్రభు త్వాలులో కూడా ఈ దుష్ట సంప్ర ˇదాయాన్ని కొనసాగించే పరిస్థితి వస్తుం దని అన్నారు. కూటమి ప్రభుత్వం లో నడు స్తున్న రెడ్‌బుక్ రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలు గమ నిస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి గుణపా ఠం చెప్పేదానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు.రాబోయే కాలంలో అంతకు అంత వడ్డీతో సహా చెల్లిస్తాం... పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందనీ తెలిపారు.

విందు కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇచ్చే విందు కార్యక్రమం ఆదివారం ఉదయం 11.00 గంటలకు ప్రారంభించిన మంత్రి కుటుంబ సభ్యులు. బోనాల సందర్భంగా ఇచ్చిన విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పుంగనూరు ఇంచార్జ్ చల్లా బాబు, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు, టిడిపి నాయకులు జయచంద్ర నాయుడు జిల్లా వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అధికారులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి జర్నలిజం, లలిత కళల కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లమో కోర్సులలో ప్రవేశానికి ఈ నెల 21 నుంచి 31 తేదీ వరకు నేరుగా ప్రవేశాల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రవేశాల పంచాలకులు డా.టి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. జర్మలిజం శాఖ ఆధ్వర్వంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ పబ్లిక్ రిలేషన్ (పీజీడిపీఆర్) మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ తెలుగు జర్నలిజం (పీజీడీటీజే), ఫైన్ ఆర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ కోర్సులకు ప్రవేశాల కౌన్సిలింగ్ జరగనుందమన్నారు. పీజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి ఏదేని డిగ్రీ ఉత్తర్ణీత సాధించినవారు అర్హులన్నారు. కౌన్సిలింగ్‌కు అభ్యర్థులు అన్ని రకాల అర్హత పత్రాలతో నేరుగా విశ్వవిద్యాలయంలో హాజరు కావాలని సుంచించారు. వివరాలకు యోగి వేమన విశ్వవిద్యాలయం వెబ్సైట్‌ను సందర్శించాలని సూచించారు.

వర్షం కోసం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులివెందుల: ఖరీఫ్‌పై ఆశలు ఆవిరవుతున్న వేళ వర్షం కోసం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆ మేరకు మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో అమ్మోరికి ఆదివారం మహిళలు బోనాలు పట్టారు. ఖరీఫ్ ప్రారంభమై నెలన్నర కావస్తున్నా చినుకు జాడలేదు. ఈ పరిస్థితుల్లో సాగులో ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు శ్రమిస్తున్నారు. ప్రతి రోజు ఆకాశం మేఘావృతమవుతున్నా వెనువెంటనే కర్పూరంలా కరుగుతున్నాయి. చినుకులు మాత్రం పడలేదు. ఉపతల ఆవర్తన కూడా ఫలితమివ్వలేదు. ఇతర ప్రాంతాలల్లో వర్షాలు కురుస్తున్నా పులివెందుల ప్రాంతంలో మాత్రం వర్షం కురవలేదు. కేవలం నేలను మాత్రమే కాసిన్ని చినుకులు తడిపి వెళుతున్నాయి. సంతృప్తికరమైన వర్షాలు లేవు. నైరుతీ రుతుపవనాలు మందస్తుగా ప్రవేశించినా ఆరంభంలో మాత్రం వర్షాలు దంచికొట్టాయి. అదును సమయానికి వరుణుడు ముఖం చాటేయడంతో ఇక పూజలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నల్లపురెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్థులు కలిసి బోనాలు సమర్పించుకున్నారు. వర్షాలు కురవాలని వారందరూ అమ్మోరిని వేడుకున్నారు.

పదేళ్లుగా పొజిషన్‌లో ఉన్నాం..

వేరేవాళ్లు వచ్చి మాదంటున్నారు

- అధికారులు న్యాయం చేయాలని ఒంటరి మహిళ వేడుకోలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర శివార్లలోని ఇందిరానగర్‌లో సర్వేనంబర్ 715లో 112 ప్లాట్ నంబర్‌లో తాము పదేళ్లుగా పొజిషన్‌లో ఉన్నామని, ఇప్పుడు వేరేవాళ్లు వచ్చి ఆ స్థలం తమదంటున్నారని ఒంటరి మహిళ రఖీ జాన్ ఆవేధన వ్యక్తం చేసింది. శనివారం ఉదయం కొంతమందిని పోగేసుకొని వచ్చి తమ స్థలంలో ఉన్న రేకుల షెడ్డును దౌర్జన్యంగా తొలగించారని తెలిపింది. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 2010లో తమ తల్లి ఖాతూన్ బీ పేరుతో రెవెన్యూ ఆధికారులు పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారని, ఆ స్థలంలో తాము బేస్‌మట్టం వేసుకొని రేకుల షెడ్డు, కట్టెలు ఏర్పాటు చేసుకొని ఉన్నామన్నారు. 2018లో ఖాతూన్ బీ మరణించడంతో ఆమె కుమార్తెగా తాను ఆ స్థలాన్ని కాచిపెట్టుకొని ఉన్నానన్నారు. కాగా ఇటీవల రైల్వేకోడూరుకు చెందిన రుద్రరాజు శంకర్ రాజు అనే వ్యక్తి పోలీస్‌కానిస్టేబుల్‌నని చెబుతూ ఆ స్థలం తన భార్య రుద్రరాజు లక్ష్మిదేవి పేరున ఉందని మరొక పొజిషన్ సర్టిఫికెట్ తీసుకొచ్చారన్నారు. దీనిపై పోలీసులను ఆశ్రయించగా వారు రిపోర్టు కోసం రెవెన్యూ వారికి రాశారన్నారు. ఆ నివేధిక ఏదీ తమకు ఇవ్వకుండానే తమ స్థలంలోకి వచ్చి దౌర్జన్యంగా రేకుల షెడ్ తొలగించడం అన్యాయమన్నారు. రెవెన్యూ అధికారులు విచారణ చేసి ఎన్నో ఏళ్లుగా పొజిషన్‌లో ఉన్న తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేష్మ పాల్గొన్నారు.

ఎస్‌టిఎల్‌ఎస్ బ్రహ్మయ్య విధుల పట్ల జిల్లా వైద్యాధికారుల నకిలీ నివేదికపై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేలు పట్టణంలోని సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి నందు క్షయ వ్యాధి డిపార్ట్మెంట్లో సీనియర్ ట్రీట్మెంట్ ల్యాబ్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న బ్రహ్మయ్య పై చర్యలు తీసుకోవాలని జూన్ 20వ తేదీన రిపోర్టు చేయడం జరిగిందని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూగత జూన్ నెల 20వ తేదీన బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఎస్టిఎల్ఎస్ బ్రహ్మయ్య పై చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా పాత్రికేయుల సమక్షంలో కొన్ని ప్రశ్నలు వేయడం జరిగింది. ఆయన దగ్గర ఎటువంటి సమాధానం లేదు. దీనిపైన జిల్లా వైద్య శాఖ అధికారులకు రాష్ట్ర క్షయ వ్యాధికి సంబంధించిన జెడి కి ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే ఎస్టిఎల్ఎస్ బ్రహ్మయ్య ఎఫ్ ఆర్ ఎస్ కూడా బయట వేస్తున్నట్లు, బద్వేలు ప్రభుత్వాసుపత్రికి సరిగా విధులకు హాజరు కాకుండా అతను సొంత లాబ్లో పని చేస్తున్నట్లు అదే విధంగా పేషెంట్‌కు సంబంధించిన రికార్డు గాని అతను ఫీల్డ్ కు వెళ్తున్నట్లు మూమెంట్ రిజిస్టర్ కానీ అతని దగ్గర లేవు. అయితే దీనిపై జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో రాష్ట్ర క్షయ వ్యాధి కి సంబంధించిన జెడి కి ఒక రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. అతను విధులకు సక్రమంగా హాజరవుతున్నట్లు అతను చేస్తున్న పని కరెక్ట్‌గా ఉన్నట్లు మేము విచారణ చేసింది తప్పుడు రిపోర్టు అని ఇవ్వడం జరిగింది అడిషనల్ డీఎంహెచ్ఓ హాస్పిటల్‌కి రాకుండా విచారణ చేయకుండా మీడియా మిత్రులు పాత్రికేయులు సమక్షంలో అడిగిన ప్రశ్నలను ఏ విధంగా అవాస్తవాలు అని నివేదిక ఇస్తారు అని ఆయన ప్రశ్నించారు. జిల్లా అధికారులు పనిచేయునటువంటి ఉద్యోగులను ఈ విధంగా ప్రోత్సహించడానికి గల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇలా తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన జిల్లా అధికారిపై జిల్లా కలెక్టర్ రాష్ట్ర వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా పనిచేయని ఉద్యోగులను ప్రోత్సహిస్తూ పోతే చివరకు ప్రభుత్వ హాస్పిటల్లో కనపడవు అని పేద ప్రజలకు ఆధారమైన ప్రభుత్వ ఆసుపత్రుల పై ఇలా నిర్లక్ష్యంగా వహిస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ నాగేంద్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

బషీర్ ఖాన్ భౌతికయానికి పలువురు ప్రముఖులు నివాళి

విశాలాంధ్ర-రాయచోటి: పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మైనారిటీ సీనియర్ రా జకీయ నాయకులు హాజీ బేపారి బషీర్ ఖాన్ మృతి చెందిన విషయం తెలిసి పలువురు ప్రముఖులు వెళ్లి బౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి, సుగవాసి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, వైసిపి నాయకులు పట్టణ ప్రజలు, ఆయన అభిమానులు, స్నేహితులు భారీగా సందర్శించి భౌతిక సాయానికి నివాళులర్పించారు. బషీర్ ఖాన్ పేద ప్రజలకు పలు రకాల ఆర్థిక సహాయాలు అందించి పేద ప్రజల మన్ననలు పొందారని, ఆయన మరణం రాయచోటి నియోజకవర్గం పేద ప్రజలకు తీరని లోటు అని పలువురు పేర్కొన్నారు. ఆయన కుమారుడు బేపారి మహమ్మద్ ఖాన్ వైయస్సార్సీపి అన్నమయ్య జిల్లా మైనారిటీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. బేపారి మహమ్మద్ ఖాన్ కూడా గత కొన్ని సంవత్సరాలుగా తండ్రి అడుగు జాడల్లో పయనిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటున్నారు.

ఆపరేషన్ సింధూర్ విజయ చిహ్నాం నిర్మించిన మాజీ సైనికుడు

విశాలాంధ్ర- బద్వేలు : ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా గోపవరంలో మాజీ సైనికు ఉద్యోగి గుమ్మల్ల శ్రీనివాసులు తన ఇల్లు పొలం దగ్గర దేశం సాధించిన విజయ చిహ్నాన్ని ఏర్పాటు చేశారు. దీని ప్రారంభోత్సవానికి జిల్లా సైనిక సంక్షేమ బోర్డు చైర్మన్ వి భక్తవత్సల్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మాజీ సైనికుల కార్యదర్శిమూర్తి పెంచలయ్య బీజేపీ నాయకులు సుబ్బయ్యమాజీ సైనిక ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

20 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లె, ఎర్రవారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ,పెద్దమండెంలతో పాటు కదిరి,ఎన్.పీ.కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు భార్గవి,మహాలక్ష్మి,ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు ఎల్లమ్మ తల్లి అమ్మవారికి చేన్నంశెట్టిపల్లి గ్రామస్తులు చల్ల బోనాలను సమర్పించారు. ఆదివారం ఉదయం ఊరంతా కలిసి అమ్మవారికి ఊరి నుండి డప్పు వాయిద్యాలు బాణ సంచాల నడుమ చల్లను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా తీసుకెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చల్లను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అమ్మవారికి టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. పాడిపంటలతో పశుపక్షాదులతో పల్లెను చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వెంకటరమణ, తోట రవీంద్ర, రామాంజులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా మండల అధ్యక్షుడిగా లక్ష్మయ్య నాయుడు

విశాలాంధ్ర - సుండుపల్లె : మానవత మండల అధ్యక్షుడిగా లక్ష్మయ్య నాయుడుని మానవతా సంస్థ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మానవతా టి సుండుపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లెలో నిర్వహించబడినది. టి సుండుపల్లి మానవతా అధ్యక్షులుగా లక్ష్మయ్య నాయుడు,ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా అమృనాయక్, ఆర్థిక కార్యదర్శిగా నరసింహులు, సంయుక్త కార్యదర్శిగా ఉస్మాన్ భాషా, ఈసీ అవేర్నెస్ సురేష్ ఆచారి, ఈసీ ఆరోగ్య నటేష్ కుమార్, ఈసీ విద్య శంకర్ నాయక్, ఈసీ అత్యవసర వెంకటేష్, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కడప జిల్లా మానవతా అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి,కార్యదర్శి రామానాయుడు,ఆర్థిక కార్యదర్శి హరికుమార్, రాయచోటి మానవతా చైర్మన్ శివగంగ రెడ్డి,రాయచోటి మానవతా కన్వీనర్ బాబు రెడ్డి,మండల మానవతా సభ్యులందరూ పాల్గొన్నారు. ప్రస్తుత కార్యవర్గ సభ్యులతో పాటు మిగిలిన అందరూ కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర ఆదాయానికి భారీగా నష్టం చేకూర్చిన మిథున్ రెడ్డి

- పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట:రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా మన ఆంధ్రప్రదేశ్లో గత వైసిపి ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకుని ప్రజల ఆరోగ్యం పైన దెబ్బ కొట్టిన వారు వైసిపి నాయకులని వారిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును బిజెపి స్వాగతిస్తుందని అన్నారు. మిథున్ రెడ్డి దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాంలో భాగమయ్యారని పేర్కొన్నారు. ఇది రాజకీయ ప్రతీకార కేసు అన్న వైసీపీ ఆరోపణను తోసిపుచ్చారు. పోలీసు శాఖ నిబద్ధతను స్పష్టం చేస్తుంది" అని వారు అన్నారు. మిథున్ రెడ్డి దేశంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణంలో భాగమయ్యారని, అక్కడ ఆయన ఎక్సైజ్ విధానాలను తారుమారు చేసి, మద్యం ఆటోమేటిక్ ఆర్డర్ ప్లేస్మెంట్ వ్యవస్థను మార్చారని పోతుగుంట ఆరోపించారు. కొంతమంది సరఫరాదారులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చే చొరవలను కూడా ఆయన తీసుకున్నారు. వారి ద్వారా ఆయన కిక్‌బ్యాక్‌లు సేకరించి షెల్ కంపెనీల ద్వారా నిధులు సమకూర్చారు" అని అన్నారు ఇది రాజకీయ ప్రతీకార కేసు అని వైసీపీ చేసిన ఆరోపణను వారు తోసిపుచ్చారు. "వేలాది మంది అమాయక ప్రజల జీవితాలను నాశనం చేసిన మద్యం కుంభకోణంలో భాగమైన వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెట్టడానికి కుటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అతి త్వరలో ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న మిగిలిన పెద్ద చేపలను కూడా అరెస్టు చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ఒక రోజు తర్వాత మిథున్ రెడ్డి అరెస్టు జరిగింది. అంతకుముందు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. 2019-24లో అమలు చేసిన మద్యం పాలసీలో పెద్ద ఎత్తున అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగినట్లు సిట్ గుర్తించిందన్నారు. ఈ కేసులో సిట్ ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలు చేసిన కొన్ని గంటల తర్వాత మిథున్ రెడ్డి అరెస్టు జరిగింది. సిట్ అధికారులు ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలతో పాటు ఏసీబీ కోర్టులో 300 పేజీల ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. మద్యం కుంభకోణంలో ఇంకా మిగిలిన పెద్ద తలకాయలు అందర్నీ అరెస్టు చేసి ప్రజాధనాన్ని దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధుడు మృతి

విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం: ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధులు మృతి చెందిన సంఘటన మండలంలో ని కందుకూరులో ఆదివారం జరిగింది. కందుకూరు పంచాయతీ మురుసుపల్లి చెందిన మారప్ప(65) గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తోటి నలుగురు గొర్రెల కాపులతో కలిసి కందుకూరు వ్యాసరయ్య చెరువులో గొర్రెలను కడుగుతున్నారు. ఈ క్రమంలో మారప్ప కాలుజారి చెరువు నీటిలో పడ్డాడు. చెరువులో చేపల కోసం వేసిన వల లో చిక్కుకోవడంతో గల్లంతయ్యాడు. గ్రామస్తులు చెరువులో గాలించిన మారప్ప జాడ దొరకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులుమొలకలచెరువు అగ్నిమాపక అగ్గిమాకు సిబ్బంది ఎస్సై వీరభద్ర రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది అల్లా బక్ష రెడ్డప్ప చిన్న బాబు మనోజ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తీశారు. పిటియం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

దీపక్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదరనపల్లి: సంస్థాగత ఎన్నికల సందర్భంగా రెండు రోజుల పర్యటన కోసం మదనపల్లి, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గ ల కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన జోన్ 4 అధ్యక్షుడు దీపక్ రెడ్డిని ఆదివారం హర్శిలి హిల్స్ టూరిజం గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.. సంస్థాగత ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించాలని చర్చించి చర్చించినట్లు ఎమ్మెల్యే మీడియాతో తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు నిమ్మనపల్లి మాజీ జడ్పిటిసి మునిరత్న, అధ్యక్షుడు కోటా రమణ, తంబళ్లపల్లి యువ నాయకులు కట్ట దొరస్వామి నాయుడు, ఆర్ఎస్ షంషేర్, బెల్లే రెడ్డి ప్రసాద్, నాదెల శివప్రసాద్, రఘుపతి నాయుడు, ఆర్ఆర్ వీధి బాబా పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ అధికారికి బదిలీ అనేది సర్వ సాధారణం

ఎస్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

విశాలాంధ్ర -కలసపాడు : ప్రతి ప్రభుత్వ అధికారికి బదిలీ అనేది సర్వసాధారణం అని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రదాన కార్యదర్శి పి రమణా రెడ్డి సూచించారు. ఆదివారం కలసపాడులోని స్థానిక ప్రాథమిక పాఠశాల నందు ఎస్టీ యు మండల శాఖ ఆధ్వర్యంలో ఈ మండలములో పని చేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షత నిర్వహించారు. మండలశాఖ ప్రధానకార్యదర్శి బి.ఎన్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్టీయు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి, యు.సుబ్రమణ్యం, జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ పి.జె.పి.కవిత మాట్లాడుతూ జిల్లాలోనే ఈ మండలము మారుమూల మండలమైనప్పటికీ గ్రామాలలో బాధ్యతాయుతంగా పనిచేసి, విద్యాభివృద్ధికి కృషి చేసి బదిలీకాబడిన ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమన్నారు. రకరకాల యాప్ ల భారంతో, బోధనేతర కార్యక్రమాలతో బోధనా అంశాలపై పూర్తి దృష్టిసారించలేక ఉపాధ్యాయులు సతమతమవుతున్నారనీ,ఆర్థిక పరమైన అంశాలైన పెండింగు డిఎలు, మధ్యంతరభృతి, పన్నెండవ పీఆర్సీ, పదకొండో పీఆర్సీ బకాయిల చెల్లింపు తదితరముల విషయంలో ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యారుల విషయంలో ప్రభుత్వ తీరు దారుణంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి,30 శాతం ఐఆర్ ప్రకటీంచాలన్నారు.లేని పక్షంలో ఉపాధ్యాయసంఘాల ఉద్యమ పంథా ఎలా ఉంటుందో చవిచూడక తప్పదన్నారు. ఎస్టీయు మహిళా కమిటీ కన్వీనర్లు బేబీ సరోజ,సలోమీ సత్యవతి మాట్లాడుతూ వెంటనే పాతపెన్షన్ అమలు చేయడంతో పాటు, సిపియస్, జిపియస్ ను రద్దు చేయకపోతే భారీ ఉద్యమం చేపట్టక తప్పదన్నారు. తదనంతరం ప్రధానోపాధ్యాయురాలు పి.జె.పి.కవిత, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, బాలచెన్నయ్య, వీరనారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, అనురాధ, పుష్పలత, ప్రసన్నకుమారి, పీర్ భాష, నాగరాజు, శ్రీనివాసులు, మస్తాన్, ఖాసింవళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన భాస్కర్ రెడ్డి, రవిక్రీస్తుధారి, మస్తాన్ వళి తదితరులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, సత్యనారాయణ, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సత్యం, శివారెడ్డి, అబ్దుల్ ఉసేన్, సీనియర్ నాయకులు బాలరాజు, వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, మరియు మండల కార్యవర్గసభ్యులు రవీంద్రబాబు, జయరామిరెడ్డి, రమణారెడ్డి, బాలరాజునాయక్, నాగిరెడ్డి, వీరారెడ్డి, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విందు కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు

విశాలాంధ్ర- అట్లూరు:గోపవరం మండలము సంద్రపల్లె గ్రామములో నూతనంగా నిర్మించిన శ్రీ అంకాలమ్మ దేవాలయం నందు నూతన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవము జరిగి 41 రోజులు పూర్తి అయిన సందర్భముగా గోపవరం జడ్పిటిసి జయరామిరెడ్డి, మరియు ప్రముఖ కాంట్రాక్టర్ ప్రసాద్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమములో కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. బద్వేల్ నియోజకవర్గ కూటమి నాయకులు భారీ ఎత్తున కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు ప్రజలు విందు కార్యక్రమంలో పాల్గొని విందును ఆరగించారు.

దేశాన్ని మార్చే శక్తి యువతకు ఉంది

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి..

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: యువత రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపడం సుభ పరిణామమని దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే శక్తి యువతకు ఉందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్ నందు ఆదివారం - కన్సిల్వే 2.0 బిజినెస్ ఆర్గనైజేషన్ మీట్ ఘనంగా జరిగింది. ఇందులో 1000 కి పైగా బిజినెస్ సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి వారి బిజినెస్ ప్రమోషన్లను ఇతర బిజినెస్ కంపెనీలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ వెయ్యికి పైగా బిజినెస్ సంస్థలను ఒకచోట చేర్చి వారి బిజినెస్ ఐడియాలజీలను ఇతర కంపెనీలతో పంచుకునే విధంగా చేసిన బి ఎన్ ఐ సంస్థకు అభినందనలు తెలియజేశారు. నేటి సమాజంలో యువకులు ఉద్యోగాలు కోసం చూడకుండా చిన్న పెద్ద అని తేడా లేకుండా వ్యాపార సంస్థలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అదే ఉత్సాహంతో యువకులు రాజకీయాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. వ్యాపారాలు ప్రారంభించి సంపాదనే ధ్యేయంగా కాకుండా సమాజ సేవ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ ఐ చైర్మన్ మనీ సందీప్, వైస్ చైర్మన్ దుర్గాప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్లు వంశీ, స్వాతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సంతోష్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

చేకూరి జనార్దన్ చౌదరికి ఘన సన్మానం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండల పిఎసిఎస్ నూతన చైర్మన్ గా నియమితులైన చేకూరి జనార్దన్ చౌదరికి పివిపురం మండల టిడిపి నాయకులు ఘన సన్మానం చేశారు. ఆదివారం కమ్మ కండ్రిగ గ్రామంలో స్వగృహం నందు చేకూరి జనార్దన్ చౌదరిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి మాట్లాడుతూ సింగల్ విండో ద్వారా రైతులకు విరివిగా పంట రుణాలు మంజూరు చేసి రైతుల వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రాజేష్, కుప్పా త్యాగరాజులు, దిలీప్ రాయల్, మల్లిరెడ్డి, భూపతి రెడ్డి, ప్రతాప్ రాయల్, నాగూర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల్లో ఎదుగుదల లోపాలపై నిర్లక్ష్యం వద్దు

ఎంతత్వరగా గుర్తిస్తే అంత మంచిది - ప్రముఖ చైల్డ్ సైకాలజిస్ట్ సోమశేఖర్ - అషూర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కడప: పిల్లలు ఎదుగుదల లోపాలను ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదని వీటి పై నిర్లక్ష్యం తగదని ప్రముఖ చైల్డ్ సైకాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ తెలిపారు. కడప పట్టణంలోని ఐఎంఏ హాల్లో ఆర్టిజం స్పెక్ట్రమ్ డిసార్డర్ అనే అంశంపై అషూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆటిజం పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్లోనే ఎదుగుదల లోపాలనపై నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. 18 నెలలు నిండిన వెంటనే ప్రవర్తన ఎదుగుదల మాటలు వంటి వాటిని పరిశీలించాలని ఏమాత్రం తేడా ఉన్న రైతులను సంప్రదించాలని ఆయన సూచించారు. వీలైనంత త్వరగా లోపాలను గుర్తించి వాటికి సరైన థెరపిస్టులతో తెరపి తీసుకుంటే పిల్లలు సాధారణ జీవితం గడపచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ పిల్లల్లో ఆటిజం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కడప రిమ్స్ పీడియాట్రిక్ హెచ్ ఓ డి డాక్టర్ వంశీధర్ మాట్లాడుతూ పిల్లల్లో ఆటిజం గుర్తించిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారు ప్రజలతో మమేకం అవ్వడానికి కుటుంబ సభ్యులతో కలవడానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. వీలైనంత వరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజంకి ఎలాంటి చికిత్స లేదని తెరపిస్టులతో చికిత్స చేసుకుంటే సత్ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 500 మంది ఎదుగుదల లోపం ఉన్న పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రత్న స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్ స్పీచ్ తెరపిస్టులు బాబురావు, ప్రవల్లిక అషూర్ సంస్థ ప్రతినిధులు న్యాయవాది కిషోర్ కుమార్, నాగరాజు, జయరాజు తదితరులు పాల్గొన్నారు

అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి నూతన నాటకం

విశాలాంధ్ర-తిరుపతి: "బుద్ధునితో నా ప్రయాణం" 19వ ప్రదర్శన తిరుపతిలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ప్రదర్శనకు తిరుపతి నగర ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, కళాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారుల నటనకు ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. గౌతమ బుద్ధుని జీవితం, బోధనలు, ఆయన ప్రయాణం అద్భుతంగా ప్రదర్శించబడ్డాయి. బుద్ధుని జ్ఞానోదయం, ధర్మ ప్రచారం, అహింస, ప్రేమ, కరుణ వంటి విలువలను నాటకం ద్వారా చక్కగా తెలియజేశారు. ముఖ్యంగా బుద్ధుని జీవితంలోని కీలక ఘట్టాలను హృద్యంగా చిత్రీకరించిన తీరు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. నాటక ముగింపు అనంతరం కళాకారులను అభినందించి, వారికి చిరు సన్మానం చేశారు. స్థానిక ప్రముఖులు మాట్లాడుతూ, బుద్ధుని బోధనలు ప్రజల్లోకి సులభంగా తీసుకెళ్లేందుకు ఈ నాటకం ఎంతగానో ఉపయోగపడుతుందని, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కృషిని ప్రశంసించారు. బుద్ధుని బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని, శాంతి, సామరస్యాలను ప్రోత్సహించే ఈ నాటక ప్రదర్శనలు మరింత వ్యాప్తి చెందాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమ నిర్వాహకులు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆదివారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, తిరుపతి జిల్లా న్యాయమూర్తి కోటేశ్వరరావు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధి కారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చెంగాలమ్మను దర్శించుకున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: ఆంధ్ర, తమిళ ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అమ్మవారిని దర్శించు కున్నారు. ఈవో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే మంత్రినీ, ఎమ్మెల్యేనీ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి వేద పండితులచే ఆశీర్వచనం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిసి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాలు, నెలవల సుబ్రహ్మణ్యం, పార్థసారథి, కేజీ కిషోర్, ఆకుతోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నాట్యం ప్రదర్శనలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వారాంతరపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, ప్రముఖ నర్తకులు గురు పెద్ద బాబయ్య శిష్యబృందం అందించిన భరతనాట్యం ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మూషిక వాహన, వేదములే శ్రీనివాసం, ముద్దుగారే యశోద, నగుమోము గణలేని, భో శంభో, పుష్పాంజలి, శ్రీరామ నీ నామము, అయిగిరి నందిని, ఒకపరి ఒకపరి, బ్రహ్మం ఒకటే, నారాయణ కౌతవం, నృత్యయతి, మల్లారి, వందీ తదితర పాటలకు నృత్యాంగాలు నాట్య రూపంలో ప్రదర్శించబడ్డాయి. ఈ నృత్య విన్యాసాల్లో కళాకా రులు తమ నాట్య నైపుణ్యంతో ప్రేక్షకులను మంత్రముగ్దుల్ని చేశారు. రేణిగుంట నుంచి విచ్చేసిన ఈ యువ నర్తకులు తమ అద్భుత నృత్య శైలితో ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమలను ఇంచార్జి పరిపాలన అధికారి సూర్యతేజ పర్యవేక్షించి కళాకారులకు జ్ఞాపికలను బహుకరించారు.

ఆర్టీసిని అభివృద్ధి పథంలో నడిపించండి

- నాగూర్ వలికి మంత్రి సూచన

విశాలాంధ్ర-మదనపల్లె: ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించాలని మదనపల్లె - 1, 2డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆప్ శీనా)కి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ఆదివారం చిన్నమండ్యం మండలం, బోరెడ్డిగారిపల్లెలో నిర్వహించిన విరుపాక్షమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా మంత్రిని ఆయన నివాసంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్‌ఖాన్, సర్పంచ్ ప్రభాకర్, ప్రవీణ్‌రాయల్, నాయి బ్రాహ్మణ సమితి సభ్యులు ప్రభాకర్, సీబీఎన్ రెడ్డి శేఖర్, బండి అమర, టెంపర్ రాజేష్ లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా నాగూర్ వలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఊరువాడ టిడిపి తొలి అడుగు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గ టిడిపి బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ఆదేశాలతో నిరాటంకంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు కొనసాగుతున్న అభివృద్ధి పనులను తెలియజేస్తున్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వారు కోరుతుండడం గమనార్హం. టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులురెడ్డి ఎలకల బైపురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను కొనసాగిస్తుండడం ఈ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని వారు అన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి మండల ఇన్చార్జి తప్పెట్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో అభివృద్ధి సాధ్యమవుతోందని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న స్వచ్ఛ లక్ష్యం.!

- ప్రకటనలు, ర్యాలీలకే పరిమితమైన స్వచ్ఛ సంకల్పం
- ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే
- పేరుకుపోయిన పాలిథిన్ కవర్ల కుప్పలు
- పందులకు ఆవాసాలతో దుర్వాసన

విశాలాంధ్ర-గాలివీడు: ప్రతినెలా 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, ప్లాస్టిక్ వాడకం వద్దు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీలు చేయడం, ప్రకటనలు ఇవ్వడం వరకే పరిమితమవుతుంది. ఆచరణలో చెత్త ఏరివేత, పరిశుభ్రత, పారిశుధ్య చర్యలు, ప్లాస్టిక్ నిషే ధాజ్ఞలు అమలవుతున్న దాఖలాలు లేవు. గాలివీడు బస్టాండ్ నుండి గేటు నాలుగురోడ్ల కూడలి వరకూ గృహాలు, దుకాణాల నుండి వెలువడే చెత్తా, చెదారం, వ్యర్థాలు డైవైడర్లపై కుప్పలు తెప్పలుగా వేస్తున్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్

వ్యర్థాలు, పాలిథిన్ కవర్లు కన్పిస్తున్నాయి. దీంతో అటువైపు వెళ్లే వాహనదారులు, ప్రజలు కంపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో చెత్తకుప్పలతో దోమలు, ఈగలు పందులకు ఆవాసకేంద్రాలుగా మారుతున్నాయి. మండల, జిల్లా స్థాయి అధికారులు హెూల్సేల్, చిరు, చిల్లర దుకాణాలు ఆకస్మిక దాడులు చేసి ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లు విక్రయించే వారిని హెచ్చరించడం గాని, చర్యలు తీసుకున్న ఘటనలు లేవు. కవర్లు వాడి పడవేయడం వలన అవి భూమిలో నిల్వ ఉండి భూమిలోకి నీటిని ఇంకింప చేయవని,అవి హానికరమని, ప్రజల్లో అవగాహన కల్పించకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నది. గాలివీడు పట్టణంలోని కుషావతీ నదిని కప్పేస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయింది. దీంతో నదిలోకి నీళ్లు వచ్చే అవకాశం గానీ వెళ్లే మార్గం గానీ లేక పొలాల్లో నీరు అందక బీళ్లుగా మారాయి. అదే విధంగా పందులకు ఆవాసాలుగా మారాయి.ఇప్పటికైనా అధికారులు అటు వ్యాపారుల్లో, ఇటు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడే స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర లక్ష్యం నెరవేరుతుంది.

లక్ష్యాలు ఘనం..అమలు శూన్యం..

ప్రభుత్వ లక్ష్యాలు ఘనంగా ఉన్నా అధికారుల వ్యవహారశైలితో వాటి అమలు,లక్ష్య సాధన శూన్యంగా మారాయి. అధికారులు కేవలం ఫొటోలకు ఫోజులిచ్చి అద్భుతంగా నిర్వహించామని ఆన్లైన్ సర్వర్లలో అప్లోడ్ చేయడం తప్ప అమలు చేయడం లేదు.

అవగాహన కల్పించడం ఎలా?

ప్రభుత్వం అదేశించిన కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలగా లంటే గతంలో ప్రభుత్వ అధికారులు చేపట్టే కార్యక్రమాలు ఎక్కడ జరిగేది? ఎన్ని గంటలకు జరిగేది? గ్రామాలలో ముందురోజు దండోరా వేయించేవారు. ప్రతికా ప్రకటనలు ఇచ్చేవారు. అందుకు అనుగుణంగా గ్రామంలో సమావేశాలు, ప్రదర్శనలు చేసేవారు.కానీ ఇప్పుడు పరిస్థితి మారింది.ప్రభుత్వ అధికారులు హడావుడిగా వచ్చి ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లిపోతున్నారు. వారికి ఇష్టం వచ్చినరీతిన అనుకూలమైన సమయంలో కార్యక్రమానికి సంబంధించి ఫొటో దిగడం,ఘనంగా చేశామని చెప్పుకుంటున్నారు.

అమలుకు నోచుకోని నిషేధాజ్ఞలు

గాలివీడు మండలంలో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని నాయకులు, అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితమవుతు న్నాయి. ప్లాస్టిక్‌పై నిషేధాజ్ఞలు, స్వచ్ఛ కార్యక్రమాలు నూరుశాతం అమలు కావడం లేదు. మండలం వ్యాప్తంగా ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయాలు ఇలా దేనికైనా ప్లాస్టిక్ కవర్లను విరివిగా వాడుతున్నారు. తర్వాత కవర్లను రోడ్లపై పడేస్తున్నారు. మూగజీవాలు ఆహారం కోసం వేతుకుతూ ఆ ప్లాస్టిక్ కవర్లను కూడా తింటూ మృత్యువాత పడుతున్నాయి. ఆహార పదార్థాలతో విసిరేసిన ప్లాస్టిక్ కవర్లు వారాలతరబడి రోడ్లపై నిల్వ ఉండడంతో భరించలేని కంపు కొడుతోంది. వాటిపై ఈగలు, దోమలు వాలి తిరిగి ప్రజలకు కుట్టడంతో రోగాలబారిన పడుతున్నారు. ఇప్పటికైన ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించి రోగాలభారిన పడకుండ జగ్రత్తలు తీసుకోవాలని పలువురు అంటున్నారు. ప్లాస్టిక్ వాడకంపై కచ్చితమైన చర్యలు చేప ట్టకపోతే లక్ష్యాలు నీరుగారక తప్పదని ప్రజలు అంటున్నారు. అలాగే అధికారులు కూడ కేవలం మాటలకే కాకుండ చేతల్లో కూడ నివారించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్లాస్టిక్ నిషేధం కార్య క్రమాలు ఇలా..

స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగ ంగా ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని ప్రభుత్వం నిషేధించాలని, వాటి ఉపయోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను ప్రజలకు తెలియజేయాలని శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కార్యక్ర మంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడీ వెంకతరత్నం మండల అధికా రులందరూ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్దకు చేరుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఫ్లెక్సీని తయారుచేసి దాని ముందు నిలబడి

ప్రతిజ్ఞ చేశారు. కానీ అదే పాఠశాల ముందు డంపింగ్ యార్డ్‌ను తలపించేలా ప్లాస్టిక్‌తో కూడిన వ్యర్థాలను ఇబ్బడి ముబ్బ డిగా వేస్తున్నా కనీసం దాన్ని ఆపలేకపో తున్నారని అధికారుల తీరును ప్రజలు ఎం డగడుతున్నారు. అయితే ఘనంగా స్వచ్ఛం ద్ర ఫోటోలను మాత్రం సర్వర్లో అప్లోడ్ చేసి ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రభుత్వానికి నివేదించుకున్నారు.

మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం వేంపల్లిలో చైతన్య విద్యా సంస్థ ప్రాంగణంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం పుణ్యమన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరమని, అటువంటి వారికి కోసం రక్తందానం చేయడం అభినందనీయమన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి మాట్లాడుతూ రోగ్యమే మహా భాగ్యం అ

ని, రక్తదానం ప్రాణ దానమని అన్నారు. దేవుడు జన్మ ఇస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారన్నారు. తిరుపతి రమాదేవి, ఆసుపత్రి సిబ్బంది, కడప రెడ్ క్రాస్ సిబ్బంది చైతన్య విద్యా సంస్థ అధిపతి చక్రపాణి రెడ్డి, యోగీశ్వర బాబు, కావలి తేజ, రామ మునిరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, రమణ, వెంకటేష్, జయచంద్రారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రంగయ్య, శివ, డాక్టర్ సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే చైతన్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి ఆదివారం తన మిత్ర బృందంతో కలిసి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి పాడిపంటలతో రైతుల లోగిల్లు తులతూగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చైతన్య వెంట డాక్టర్ కిషోర్, కార్తీక్ రెడ్డితో పలువురు ఉన్నారు.

ఎస్పితో నాకు ప్రాణహాని..

- రాత్రి ఇంటికి నోటీసులు పోలీసులు అంటించారు
- బాస్ నేత పిటిఎం శివప్రసాద్ ఆవేదన

విశాలాంధ్ర-మదనపల్లి: బుద్ధుని విగ్రహానికి తల తొలగించి, ధ్వంసం చేసిన ఉన్మాదుల్ని పట్టు కోవడంలో ఘోరంగా విఫలం చెందిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు మాపై తీవ్రమైన వేధింపులకు పాల్పడుతున్నారని బాస్ నేత పిటిఎం శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. అసలే తాను గుండె జబ్బుతో బాధపడుతున్నానని, ఎస్పీ వేధింపుల వల్ల నా ప్రాణానికి హాని కలిగే అవకాశం ఉందని, అలాంటిదే జరిగితే ఎస్పీ విద్యాసాగర్ నాయుడే పూర్తి బాధ్యత వహించాల్సి

ఉంటుందని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) నేత పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. బుద్ధుడి తల నరికిన దుర్ఘటన జరిగి ఇరవై రోజులకు దగ్గర పడుతున్నా ఇప్పటికీ ఆ ఉన్మాదుల్ని పట్టుకోలేదు గానీ, నిరసన తెలిపిన దళిత నేతలపై తప్పుడు కేసులు నమోదు చేసి వేదిస్తున్నారని ఆయన వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలుగజేసుకొని బుద్ధుడి తల తొలగించి, ధ్వంసం చేసిన ఉన్మాదుల్ని పట్టుకొని శిక్షించాలని, దళితుడైన నన్ను తీవ్రమైన వేధింపులకు, అవమానాలకూ గురిచేస్తూ నన్ను ప్రాణాపాయ స్థితిలోకి నెట్టేసిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుపై కేసు నమోదుకు ఆదేశించాలని శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు, చక్రాయపేట, సిద్దవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం, బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి, కలకడ, కురబలకోట, ములకలచెరువు, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్, తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్

వివరాలకు: 99855 89444